# పి.ఆర్.టి.యు , తూర్పుగోదావరి జిల్లా శాఖ.

## నూతన అప్రయత్న పదోన్నతి పథకము పై ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వివరణలు

*Prepared By : టి.వి.వి.ఎస్.తిలక్‌బాబు, M.A.,B.Ed.,B.L.,*

రాష్ట్ర ఉపాధ్యక్షులు, పి.ఆర్.టి.యు,సెల్ : 9505544049

అధ్యక్షులు : ఓలేటి వి.వి.శాస్త్రి ప్రధాన కార్యదర్శి : నీల వెంకటేశ్వరరావు.

Government of Andhra Pradesh
FINANCE (PC-II) Department.

**Cir. Memo No.020091/125/pc-II/2011 Dt.17/08/2011**

విషయం : నూతన అప్రయత్న పదోన్నతి పథకము –కొన్ని సందేహములపై ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వివరణలు

సూచిక : 1. జి.ఒ.యమ్.ఎస్.నెం.93 ఫైనాన్స్ (PC-II) Department., తేదీ. 3-04-2010.

2. జి.ఒ.యమ్.ఎస్.నెం.96 ఫైనాన్స్ (PC-II) Department తేదీ. 20-05-2011.

| వ.నెం. | సందేహము | వివరణ |
|---|---|---|
| 1 | 9వ వేతన సవరణ సంఘం సిఫార్సుల అమలు తేదీ అయిన 1-07-2008 నుండి నూతన అప్రయత్న పదోన్నతి పథకము వర్తింప చేయబడుతుందా ? | నూతన అప్రయత్న పదోన్నతి పథకము 01-02-2010 నుండి మాత్రమే అమలు లోనికి వచ్చును. |
| 2. | ఆర్డినరీ స్కేలులో ఉన్న ఉద్యోగి 01-02-2010 కు ముందు స్పెషల్ గ్రేడ్ స్కేల్ (8 సం॥లు) పూర్వపు అప్రయత్న పదోన్నతి పథకములో పొందినట్లయిన ప్రస్తుత నూతన అప్రయత్న పదోన్నతి పథకములో మరల తిరిగి 6 సం॥ల స్పెషల్ గ్రేడ్ స్కేలు పొందుటకు అర్హత ఉన్నదా ? | లేదు. 12 సం॥ల సర్వీసు పూర్తిఅయిన తర్వాత గనుక మొదటి ప్రమోషన్ పోస్టుకు ఉన్నఅర్హతలు ఉన్నట్లయిన SPP-IA/SAPP-1A మాత్రమే పొందుటకు అర్హుడు. |
| 3. | నూతన అప్రయత్న పదోన్నతి పథకము ప్రవేశ పెట్టబడిన తరువాత ఒక ఉద్యోగి 01-02-2010నాటికి ఆర్డినరీ స్కేలులో 8 సం॥ల సర్వీసు పూర్తి చేసినట్టయిన ఆ ఉద్యోగి నూతన అప్రయత్న పదోన్నతి పథకములో స్పెషల్ గ్రేడ్ స్కేలు (6 సం॥లు) 01-02-2010 నుండి పొందుటకు అర్హుడా ? లేక 6 సం॥లు పూర్తి అయినతేదీ నుండి అర్హుడా ? | ఒక ఉద్యోగి 01-02-2010 నాటికి 6 సం॥ల సర్వీసు పూర్తి చేసినట్లయిన నూతన అప్రయత్న పదోన్నతి పథకములో 01-02-2010 నుండి స్పెషల్ గ్రేడ్ (6 సం॥లు) పోస్టు స్కేలు పొందుట కు అర్హులు.<br>ఒక ఉద్యోగి 01-02-2010 తర్వాత పూర్వ అప్రయత్న పదోన్నతి పథకం నందు 8 సం॥ల స్కేలు పొందినట్లయితే నూతన అప్రయత్న పదోన్నతి పథకములో స్పెషల్ గ్రేడ్ పోస్ట్ స్కేల్ ( 6 సం॥లు)లో రివైజ్ చేసుకొని సంబంధిత లబ్ధి 01-02-2010 నుండి పొందవచ్చు. |

www.prtuegtk.tk

| | | |
|---|---|---|
| 4. | ఒక ఉద్యోగి 01-05-2007 నాటికి 12 సం॥ల సర్వీసు పూర్తి చేసినట్లయిన అతను 01-05-2007 నుండి 12 సం॥ల స్కేలు అనగా SPP-IA/SAPP-1A పొందుటకు అర్హుడా ? ఆ తేదీ నుండి 01-02-2010 వరకు నోషనల్ గా మూలవేతనము ఫిక్స్ చేసుకొని 01-02-2010 నుండి మోనిటరీ బెనిఫిట్ పొందవచ్చు నా ? | 01-05-2007 నుండి SPP-IA/SAPP-1A (12 సం॥లు) స్కేలు పొందుటకు అవకాశము లేదు. అతను 01-02-2010 నుండి మాత్రమే SPP-IA/SAPP-1A(12 సం॥ల స్కేలు) పొందుటకు అర్హుడు. 01-02-2010 నాటికి అతను పొందుచున్న మూలవేతనముపై మాత్రమే నూతన అప్రయత్న పదోన్నతి పథకముద్వారా ఫిక్సేషన్ అనుమతించబడును. |
| 5. | పై 4 వ పాయింటును అసునరించి 18 సం॥ల స్కేలు SPP-IB/SAPP-1B పొందదానికి SPP-IA/SAPP-1Aమంజూరు అయిన తేదీ 01-02-2010 నుండి 6 సం॥లు లెక్కపెట్టాలా? లేక 01-05-2007 నుండి 6 సం॥లు లెక్కపెట్టాలా ? | పై 4వ పాయింటును అనుసరించి మరొక స్కేలు కు మారేటప్పుడు SPP-IA/SAPP-1A నుండి 6 సం॥లు లెక్కపెట్టవలసి వచ్చినప్పుడు 01-05-2007 నుండి నుండి మాత్రమే లెక్క పెట్టాలి లేదా ఆ కేటగిరిలో మొత్తము సర్వీసు నియామకపు తేదీ నుండి 18 సం॥లు ఉన్నట్లయిన SPP-IB/SAPP-1B స్కేలు పొందవచ్చును. |
| 6. | ఒక ఉద్యోగి 01-08-2010 నాటికి 15 సం॥లు సర్వీసు పూర్తి చేసినచో అతను SPP-IA/SAPP-1A (12 సం॥ స్కేలు) పొందుటకు అర్హుడా ? | అర్హుడు. 01-02-2010 నుండి మాత్రమేSPP-IA/ SAPP-<br>1A(12 సం॥ల స్కేలు)పొందుటకు అర్హుడు.అతడు 01-02-2010 నాటికి అతను పొందుచున్న వేతననముపై మాత్రమే మూల వేతనము ఫిక్స్ చేయబడును.SPP-IB/SAPP-1B(18 సం॥ల స్కేలు) పొందుటకు అదే కేటగిరిలో 18 సం॥ల సర్వీసు పూర్తి చెయ్యవలెను. |
| 7. | పాత అప్రయత్న పదోన్నతి పథకము నందు 01-02-2010 నాటికి 16 సం॥లు స్కేలు తీసుకొనిన ఉద్యోగి నూతన అప్రయత్న పదోన్నతి పథకము నందు SPP-IA/SAPP-1Aస్కేలు(12 సం॥లు) తీసుకొనుటకు అర్హుడా ? | అర్హుడు కాదు. కాని అతను అదే స్కేలులో SPP-IB/SAPP-1Bస్కేలు (18 సం॥లు)పొందుటకు అర్హుడు. దానికి అతను అదే కేటగిరిలో 18 సం॥లు సర్వీసు పూర్తి చేసి వుండాలి. |

www.prtuegdt.tk

| | |
|---|---|
| 8. పాత (A.A.S)పథకంలో ఒక ఉద్యోగి 16 సం॥ల స్కేలు తీసుకొని 01-05-2010 నాటికి 23 సం॥లు సర్వీసు కలిగి ఉన్నచో నూతన అప్రయత్న పదోన్నతి పథకము నందుSPP-IB/ SAPP-1B(18 సం॥లు) స్కేలు తీసుకొనుటకు అర్హత కలగి ఉన్నాడా ? | అర్హత కలిగి వున్నాడు. SPP-IB/SAPP-1B 18 సం॥లు స్కేలు 01-02-2010 నుండి తీసు కొనుటకు అర్హుడు. తదుపరి 01 -05-2011 నాటికి 24 సం॥లు పూర్తి అవుచున్నందున SPP-II/SAPP-II స్కేలు తీసుకొనవచ్చును. |
| 9. ఒక ఉద్యోగి 01-03-2010 నాటికి 24 సం॥లు స్కేలు SPP-II/SAPP-1I తీసుకున్నప్పుడు అతనికి నూతన అప్రయత్న పదోన్నతి పథకములో ఏదైనా అబ్ధి చేకూరు తుందా ? | లబ్ధి చేకూరుతుంది. జి.ఒ.యమ్.ఎస్.నెం.96 తేదీ.20-05-2011 విడుదలయ్యే నాటికి అతను SPP-II/SAPP-II స్కేలును పాత పథకములో 01-03-2010 నాటికి తీసుకొనినారు. అయితే అతను 01-02-2010 నాటికి SPP-IB/SAPP-1B 18 సం॥ల స్కేలు తీసుకొనుటకు అర్హుడు.01-03-2010 నాటికి ఇప్పటికే అతను తీసుకున్న SPP-II/SAPP-II స్కేలు రివైజ్ చేసుకోవాలి. |
| 10. 01-02-2010 నాటికి ఒక ఉద్యోగి పాత అప్రయత్న పదోన్నతిపథకములో 24 సం॥ల స్కేలు SPP-II/SAPP-IIతీసుకొని ఉంటే అతనికి నూతన పథకములో ఏమైనా లబ్ధి చేకూరుతుందా ? | ఏవిధమైన లబ్ధి చేకూరదు. ఎందుచేతనంటే ఆ ఉద్యోగి పాత అప్రయత్న పదోన్నతి పథకములో 8/16/24 సం॥ స్కేలు 01-02-2010 నాటికి తీసుకొని వున్నాడు. కావున ఏవిధమైన లబ్ధి చేకూరదు. |

www.prtuegdt.tk

| | | |
|---|---|---|
| 11. | 2005 పి.ఆర్.సి లో లబ్ధి చేకూరని గ్రేడు XXI నుండి XXV వరకు గల ఉద్యోగులకు నూతన అప్రయత్న పథకములో కూడా విడిచి పెట్టబడ్డారా ? | 2005 పి.ఆర్.సి లో లబ్ధి చేకూరని గ్రేడు XXIనుండి XXV వరకు గల ఉద్యోగులు జి.ఒ.యమ్.ఎస్ నెం.93 Fin.(PC-II)Dept.తేదీ.03-04-2010ప్రకారం ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీముకు అర్హత సాధించారు.2005 పి.ఆర్.సి.లో XXI గ్రేడుకు పైబడి ఉన్న ఉద్యోగులు ఎవరైతే అర్హత సాధించలేకపోయారో 2010 పి.ఆర్.సి లో గ్రేడు XXV వరకు వారికి జి.ఒ.యమ్.ఎస్ నెం.93,Fin.(PC-II)Dept. తేదీ.03-04-2010 ను అనుసరించి వారికి 01-07-2008 నుండి ఎఎఎస్ సదుపాయము కల్పించబడినది.తదుపరి జి.ఒ.యమ్.ఎస్ నెం.96,Fin.(PC-II)Dept తేదీ.20-05-2011 ననుసరించి నూతన అప్రయత్న పదోన్నతి పథకం కూడా వారికి వర్తిస్తుంది. |

గమనిక : 6 సం॥ల- స్పెషల్ గ్రేడు పోస్టు స్కేలు 12 సం॥-SPPIA/SAPP1A స్కేలు
18 సం॥-SPP-IB/SAPP-1B 24 సం॥- SPP-II/SAPP-II స్కేలు

*Prepared By :* టి.వి.వి.ఎస్.తిలక్‌బాబు, *M.A.,B.Ed.,B.L.,*
రాష్ట్ర ఉపాధ్యక్షులు, పి.ఆర్.టి.యు, సెల్ : 9505544049

www.prtuegt.tk